# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

సంచిక : 105 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 13-7-2025 | పేజిలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

అపజయములు కలుగ యవనిలోనెపుడును
తప్పటడుగులనుచు తలచవలదు
అనుభవములె మనకు నగును గుణపాఠంబు
భవితలోన నవియె బనికివచ్చు

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




## రేవంత్ పాలనలో సేవ కంటే ప్రచారానికే ప్రాధాన్యం

- కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం
- స్కూటీలు, పెళ్లికి లక్ష నగదు, తులం బంగారం ఏవీ
- ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

రంగారెడ్డి,-జూలై 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం

-మిగతా 2 లో



# చేసే వృత్తిని ప్రేమించాలి

**అప్పడే సరైన ఫలితాలు పొందగలుగుతాం**

- న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

హైదరాబాద్ -జూలై 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు.

-మిగతా 2 లో





## బీసీలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్

- రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా ఆర్డినెన్స్ చెల్లదు
- ఎన్నికలు త్వరగా ముగించాలనే ఆర్డినెన్స్ ప్రతిపాదన
- బీజేపీ ఎంపి లక్ష్మణ్ విమర్శలు

న్యూఢిల్లీ, -
బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్

-మిగతా 2 లో




## మావోలకు భారీ ఎదురుదెబ్బ

- 23 మంది మావోల లొంగుబాటు

రాయపూర్,, జూలై 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఛత్తీస్‌గఢ్‌లో వరుస లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారీగా మావోలు లొంగిపోయారు సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట శనివారం 23 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం

-మిగతా 2 లో



## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్, -
తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల

-మిగతా 2 లో



## బీసీ రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌ది

- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- బీఆర్ఎస్ ఎంత తక్కువగా మాట్లాడితే అంతమంచిది
- మంత్రి కోమటిరెడ్డి హితవు

నల్లగొండ, -, జూలై 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తమదేనని, పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇంతకాలం మాటలు చెప్పిన బిఆర్ఎస్ బిసి రిజర్వేషన్లు ఎందుకు తేలేదని అన్నారు. ఈ రిజర్వేషన్లలోనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ వారు మాటలు చెప్పడం మానాలని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం

-మిగతా 2 లో

## సెకన్ పాటు ఆగిపోయిన
# ఇంధన స్విచ్‌లు

**నివేదిక విడుదల చేసిన 'ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో**

- ఏకకాలంలో రెండు ఇంజన్ లు ఆగిపోవడంతోనే..
- పైలెట్స్ ఆటో టర్బైన్స్ ఆన్ చేసినా ఫలితం శూన్యం
- ఏక కాలంలో రెండు ఇంజన్ లు ఆగిపోవడం ఇదే ప్రథమం
- ఫ్యూయల్ విడుదల సక్రమంగానే ఉంది
- రెక్కలు, గేర్ల ఏర్పాటు కూడా సక్రమమే
- ఏ పక్షి విమానాన్ని ఢీకొన లేదు
- ఆకస్మికంగా ఏర్పడిన సాంకేతిక లోపంతో కేవలం 32 సెకన్ల వ్యవధిలోనే కుప్పకూలిన ఫ్లైట్

న్యూఢిల్లీ జూలై 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అహ్మదాబాద్ లో జూన్ 12న ఘోర విమాన ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టెకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఎయిరిండియా విమానం ఒక్కసారిగా జనావాసాలపై కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న 241 మందితో పాటు బయట ఉన్న 19 మంది మృతి చెందారు. ఈ క్రమంలో ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన

-మిగతా 2 లో




## కులు సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

**వీటిని అభినందించలేకపోతున్న బీఆర్ఎస్**

- కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




హైదరాబాద్
కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల

-మిగతా 2 లో

## కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

- మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు



సిద్దిపేట,-జూలై 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కావాలనే పదేపదే కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండా పక్కన పెట్టారని అన్నారు. సిద్దిపేటలో

-మిగతా 2 లో

# చేసే వృత్తిని ప్రేమించాలి

(మొదటి తరువాయి)

హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

# సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

(మొదటి తరువాయి)

'ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో' తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ఇందులో కీలక విషయాలు వెల్లడించింది. ఈ ప్రమాద ఘటనపైప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదిక సమర్పించింది. ఈ ఘటనకు సంబంధించి కీలక విషయాలు వెల్లడించింది.సకాలంలో రెండు ఇంజిన్లూ పనిచేయకపోవడంతోనే విమానం కూలిపోయింది అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

**" కాక్ పీట్ లో పైలెట్ల ఆఖరి మాటలు ఇవే!:**

టేకాఫైన కొద్ది క్షణాలకే ఫ్యూయల్ సప్లయ్ ఆగిపోవడంతో రెండు ఇంజన్లూ పనిచేయడం మానేశాయి. "ఎందుకు ఫ్యూయల్ కటాఫ్ చేశావ్" అని ఒక పైలట్ అడగ్గానే.. నేను కటాఫ్ చెయ్యలేదు అని రెండో పైలట్ చెప్పాడు. కాక్‌పిట్ ఆడియో రికార్డుల్లో ఈ వాయిస్ ఉంది. ఇంజిన్లు పవర్‌ను కోల్పోగానే ఆటోమేటిక్‌గా హైడ్రాలిక్ పవర్ వచ్చేలా ర్యామ్ ఎయిర్ టర్బైన్ కనెక్ట్ అయ్యింది. దీనికి సంబంధించిన ఫుటేజ్ కూడా ఏఏఐబీ దగ్గర ఉంది. వెంటనే ఇంజన్లను రీస్టార్ట్ చెయ్యడానికి పైలట్లు ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఇంజన్1 రికవర్ అయినా ఇంజన్2 మొరాయించడంతో 32 సెకన్లలోనే విమానం కూలిపోయిందని నివేదిక తెలిపింది.

విమానంలో ఫ్యూయల్ క్లీన్‌గానే ఉందని, ఎటువంటి కలుషిత పదార్థాలు లేవని రిఫ్యూయలింగ్ అథారిటీస్





ద్వారా తేలింది. సమీపంలో ఏదైనా పక్షి ఎగిరిన దాఖలా లేదని, పక్షి విమానాన్ని ఢీకొట్టినట్లు కనిపించలేదని తెలిపింది. పైగా ఆకాశం క్లియర్‌గా ఉంది. వాతావరణ సమస్యలు కూడా ఏమీ లేవు. రెక్కలు, గేర్ల ఏర్పాటు కూడా సురక్షితమైన టేకాఫ్‌కి అనువుగానే ఉన్నాయి. విమానంలో మోతాదుకు మించిన బరువులు కూడా ఏవీ లేవు. పైలట్లు ఇద్దరూ మంచి అనుభవజ్ఞులు. ప్రయాణ సమయానికి ఎటువంటి మానసిక ఒత్తడి లేకుండా పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని ఏఏఐబీ చెబుతోంది. కుట్ర కోణానికి సంబంధించిన ఆధారం ఏదీ లభించలేదని కూడా తేల్చేసింది

**గాల్లో కేవలం 32 సెకన్లపాటే**

ఈ విమానం ప్రమాదానికి ముందు 32 సెకన్ల పాటు మాత్రమే గాల్లో ఉన్నట్లు ఏఏఐబీ వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని విమానం కూలిపోయిందని వివరించింది. ఇంజిన్లు శక్తిని కోల్పోయిన తర్వాత ర్యామ్ ఎయిర్ టర్బైన్ ను యాక్టివేట్ చేసినట్లు గుర్తించినట్లు తెలిపింది. ఇదే క్రమంలో మేడే కాల్ కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ.. ఎలాంటి స్పందన రాలేదని.. అందుకు కారణం అప్పటికే విమానం కూలిపోయిందని ఏఏఐబీ వివరణ ఇచ్చింది.

# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి తరువాయి)

సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు

# బీసీ రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌ది



(మొదటి తరువాయి)

ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా ఉండాలని కోరారు. నల్లగొండ జిల్లా దండంపల్లి లో రూ. 8 కోట్ల వ్యయంతో ఆటోమేటెడ్ టె-స్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రవాణా శాఖ నుంచి ఏ అవసరమున్న నల్గొండ జిల్లాకు అధిక నిధులు ఇవ్వాలన్నారు..బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. రూ.6 వేల కోట్లు-ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్ లో కొట్లాడరని చెప్పారు. బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు.

# కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

(మొదటి తరువాయి)

విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు పక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# రేవంత్ పాలనలో సేవ కంటే ప్రచారానికే ప్రాధాన్యం

(మొదటి తరువాయి)

కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ-లు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు. రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# బీసీలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్

(మొదటి తరువాయి)

తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్‌లకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రలకు ఉందని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు-దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# మావోలకు భారీ ఎదురుదెబ్బ

(మొదటి తరువాయి)

నారాయణపూర్ జిల్లాలో ఎస్పీ రాబిన్‌సన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మందిపై రూ.1.18 కోట్ల రివార్డ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో 9మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలను నిర్మిస్తుందని ఆ రాష్ట్ర హోంమంత్రి విజయ శర్మ ప్రకటించారు. నక్సలిజం.. చాలామందిని వారి కుటు-ంబాలకు దూరం చేయడమే కాకుండా తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా చేస్తుందని హోంమంత్రి ఆక్షేపించారు. ఉద్యమంలో ఉండి స్టెరిలైజేషన్ చేయించుకున్న వారు జనజీవన స్రవంతిలోకి వస్తే.. ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులు అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటు-న్న యువతి, యువకులకు అవసరమైతే సామూహిక వివాహాలు జరిపిస్తామని మంత్రి వెల్లడించారు. సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను కిడ్నాప్ చేసిన ఘటనలో కీలక పాత్ర వహించిన మావోయిస్టు నేత లోకేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు.

# కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

(మొదటి తరువాయి)

167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయని అన్నారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

## 2025 జూలై 13, ఆదివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
ఏకాదశి: జూలై 12 రా. 4:20 - జూలై 13 రా. 3:15
ద్వాదశి: జూలై 13 రా. 3:15 -జూలై 14 సా. 4:30
నక్షత్రం
పుష్య: జూలై 12 సా. 10:09 -జూలై 13 సా. 9:01
ఆశ్లేష: జూలై 13 సా. 9:01 - జూలై 14 ఉ. 8:05
సూర్యోదయం - సూర్యాస్తమయం
ఉదయం 5:54 - సాయంత్రము 6:49
చంద్రోదయం - చంద్రాస్తమయం
రా. 7:48 (13) - మ. 8:40 (14)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:18 - 5:05
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:01 - 12:52
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 12:23 - 2:01
యమగండం: ఉదయం 7:34 - 9:09
దుర్ముహూర్తం: ఉదయం 11:05 -11:58
వర్జ్యం: ఉదయం 8:08 - 9:56

# తిమ్మారెడ్డిపల్లి అభివృద్ధికి నడుంబిగించిన యువనేత




**తిమ్మారెడ్డిపల్లి, జూలై 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు కూరెళ్ల గోవర్ధన్ రెడ్డి విద్యాభివృద్ధి పట్ల అపారమైన ఆసక్తితో తన సొంతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. తాను విద్యాభ్యాసం పొందిన హై స్కూల్ మరియు ప్రైమరీ పాఠశాలలకు గత 16 సంవత్సరాలుగా అన్ని విధాలుగా సహకారం అందిస్తూ గ్రామంలో విద్యా వికాసానికి తన వంతు కృషి చేస్తున్నాడు. 2008 నుండి పదవ తరగతి విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ విద్యా అభిమానం పెంచుతున్నాడు. 2022 నుంచీ దాదాపు ఆరుగురు వాలంటీర్లను సొంత ఖర్చుతో నియమించి విద్యార్థులకు నిరంతర సహకారం అందిస్తున్నాడు. వార్షికోత్సవాలు, క్రీడా పోటీల వంటి పాఠశాల కార్యక్రమాలకు గోవర్ధన్ రెడ్డి విశేష సహకారం అందిస్తుండగా, ఇప్పటివరకు మూడు లక్షల యాభై వేల రూపాయల వరకు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది. విద్యార్థుల కోసం షూస్, బెల్టులు, ఐడి కార్డులు వంటి అవసరమైన వస్తువులను తన బంధువుల ద్వారా సమకూర్చిన గోవర్ధన్ రెడ్డి, గ్రామంలో కోతుల బెడద అధికంగా ఉండటంతో స్వయంగా రూ.28,000 వెచ్చించి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాడు. తాను చదువుకున్న పాఠశాలపై ఉన్న ప్రేమ, గ్రామంపై చూపుతున్న అభిమానం ఈ సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలిచాయని ఆయన చెప్పాడు. తిమ్మారెడ్డిపల్లిని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు గోవర్ధన్ రెడ్డి తెలియజేశాడు.

## నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కుత్బుల్లాపూర్,జులై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తత్రయ కాలనీ సాయిబాబా టెంపుల్ వద్ద నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బ్రహ్మానంద గౌడ్, పి.ఎల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యం మన బాధ్యత



**ఎలిగేడు, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ధూళికట్ట మూడవ అంగన్వాడీ సెంటర్లో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు సందర్భంగా తల్లి బిడ్డల ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు భారతి, ప్రభావతి, వెంకటమ్మ, రజిత మాట్లాడుతూ, "పౌష్టిక ఆహారమే తల్లి బిడ్డల ఆరోగ్యానికి మూలం. సరైన పోషణ లేకపోతే శరీర వికాసం, రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది" అని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి వివరించడంతో పాటు, రోజువారీ ఆహారంలో తీసుకోవలసిన పోషక పదార్థాలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సిఏ, వివోఏలు, ఆశా వర్కర్లు, ఆయాలు, అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్తీ విత్తన వ్యాపారులపై కొరాడ ఝులిపించాలి

- వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ బాదావత్




**హైదరాబాద్, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన విత్తన చట్టం తీసుకురాబోతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ బాదావత్ తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ని శనివారం ఆర్మూరు లోని కార్పొరేషన్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన విత్తన చట్టం లో తప్పనిసరిగా తీసుకురావాల్సిన మార్పులపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. పంటల సాగులో అత్యంత కీలకమైన విత్తనాలను కల్తీ చేసే వ్యాపారులపై కొరడా ఝులిపించాలని, గ్రామస్థాయిలో గుట్టు చప్పుడు కాకుండా సాగే నకిలీ విత్తన వ్యాపారుల ఆట కట్టించడంలో నూతన తెలంగాణ విత్తన చట్టం నిర్భేద్యంగా ఉండేలా చూడాలని చైర్మన్ ను కోరడం జరిగింది. ఈ సందర్భంగా సీడ్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ నూతన విత్తన చట్టం ను పకడ్బందీగా రూపొందించే దిశగా వ్యవసాయ విస్తరణ అధికారులు అందించిన విలువైన సలహాలు సూచనలను తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.


## చూపు కలిగించే సేవా దీపం సుంకిరెడ్డి



**కల్వకుర్తి, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు కొత్త చూపును అందిస్తూ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు ప్రజల ఆశాభావానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో కొనసాగుతున్న ఈ శిబిరాన్ని 8వ రోజు సందర్శించిన గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి, సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో 140 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి. రేపటితో ముగియనున్న ఈ శిబిరం ద్వారా, గత ఏడాది కాలంగా వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి పట్టణాల్లో నిర్వహించిన శిబిరాల ద్వారా 20 వేల మందికి పైగా ప్రజలు సేవలు పొందారు. వీరిలో 15 వేల మందికి కంటి పరీక్షలు, 8 వేల మందికి ఉచిత కంటి అద్దాలు, 450 మందికి శుక్లాల ఆపరేషన్లు నిర్వహించబడినట్లు సమాచారం. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి టాస్క్- సీవోవోగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడిగా నియోజకవర్గంలోని పేద ప్రజల కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, శంకర నేత్రాలయ సహకారంతో ఈ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ సేవలు నిరుపేదలకు కొత్త చూపును అందించడమే కాక, ఆరోగ్యంపై చైతన్యం కల్పిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్ రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన రెండు తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నిక..

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



**షాద్ నగర్, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రెండు తెలుగు రాష్ట్రాల్లో బీజేపీకి కొత్త నాయకత్వం అందించిన సందర్భంగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హైదరాబాద్‌లో తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్ రావు, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "రామ్ చందర్ రావు గారు, మాధవ్ గారు ఇద్దరూ ఏబీవీపీ నుంచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ జాతీయవాద సిద్ధాంతాల కోసం పోరాడిన నాయకులు. ఈసారి అధ్యక్ష ఎన్నికలు బీజేపీ కార్యకర్తల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపాయి" అని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో ఏబీవీపీ ఫుల్ టైం కార్యకర్తగా పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, మాధవ్ గారితో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. "బీజేపీ అనేది కష్టపడి పని చేసే నాయకులను గుర్తించే పార్టీ. ఇరు రాష్ట్రాల్లో ఈ నాయకుల నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రాష్ట్రంలో ఉండేది తక్కువ...ఢిల్లీలో ఎక్కువ...

- సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదు..
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్...




**కేశంపేట, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ప్రారంభించాలంటూ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉండేది తక్కువని.. ఢిల్లీలోనే ఎక్కువగా ఉంటారని వ్యాఖ్యలు చేశారు. చదువుకునే విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆడపిల్ల పెళ్ళికి లక్ష నగదుతో పాటు తులం బంగారం అన్నారని.. ఈ 18 నెలలలో ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు..సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదంటూ విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఉన్నారని అని ఆరోపించారు. సీఎం సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌లో అంబులెన్సులలో కనీసం డీజిల్ పోసే పరిస్థితి లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. రేషన్ షాప్‌ల్లో ఇస్తున్న సన్న బియ్యంలో 50 శాతం దొడ్డు బియ్యమే అని నిరూపిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. ఫ్రీ బస్సు పేరున గ్రామాలకు బస్సులు తగ్గించారని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం కాదని.. వెంటపడి పని చేయించుకోవాలని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు.

# చదరంగం బోర్డుపై ఎలిగేడు ప్రతిభ



ఎలిగేడు, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కరీంనగర్‌లో జీనియస్ చెస్ అకాడమీ, తెలంగాణ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ చదరంగం పోటీల్లో ఎలిగేడు మండలానికి చెందిన చలందుల విష్ణు తేజ, తాటి పెల్లి, వినిలా విశాల్, కేశెట్టి రిషిరాజ్, వీర్వచన్, అక్కినపల్లి విస్రుత్రామ్ పాల్గొని తమ మేధోశక్తిని చాటారు. పోటీల ప్రారంభ కార్యక్రమంలో సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రమణ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని చదరంగం మేధాశక్తిని పెంపొందించే క్రీడ అని పేర్కొన్నారు. విజేతలకు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు.

# హనుమాన్ దేవాలయంలో వృక్ష ప్రతిష్ట



కద్తాల్, జూలై 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మండల కేంద్రంలోని హనుమాన్ షూట్ దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం వృక్ష ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ పరమాత్మ గిరి స్వామి, మోల్లూరి వెంకటేశ్వర శర్మ వృక్షాలకు పూజ చేసి ప్రతిష్టించారు. వృక్ష నాటన కార్యక్రమంలో గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షులు కోర్పొలు లీల లక్ష్మారెడ్డి, సీఐ గంగాధర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. “వృక్ష రక్షితి రక్షతః” అనే సందేశంతో వాతావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కద్తాల ఎస్సై శేఖర్, గూడూరు జంగారెడ్డి, గంప రాములు, గంజి అంజయ్య, బాసిరెడ్డి మల్లారెడ్డి, ఆశ్రమ మాతాజీ, బిక్షపతి, మల్లయ్య, వెంకటేష్, రఘుపతి రెడ్డి, జంగయ్య, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాసర సరస్వతీ ఆలయంలో మంత్రుల ప్రత్యేక పూజలు



నిర్మల్ జిల్లా జులై 12( నీలగిరి ఎక్స్‌ప్రెస్):
నిర్మల్ జిల్లా బాసరలోని ప్రసిద్ధ శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు కొండ సురేఖ గారు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనంతో పాటు రాష్ట్ర ప్రజల శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తుల కోసం సౌకర్యాల విస్తరణ, క్యూలైన్లు, నీటి వసతులు, వీధి దీపాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతుల పనులు ఉన్నాయి. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, “బాసర దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోంది. భక్తులు భక్తిశ్రద్ధలతో, సౌకర్యవంతంగా దర్శించుకునేలా చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ, “పుణ్యక్షేత్రాల అభివృద్ధి రాష్ట్రంలో ధార్మిక పర్యాటకాన్ని బలోపేతం చేస్తుంది” అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## దుబ్బాక పోలీస్ స్టేషన్ ఎస్ఐకి కీర్తి రాజ్ ను సన్మానం చేసిన అఖిల రాజ్ ఫౌండేషన్ బృందం



దుబ్బాక – జులై 12( నీలగిరి ఎక్స్‌ప్రెస్):
దుబ్బాక పోలీస్ స్టేషన్ ఎస్ఐ కీర్తి రాజు ను శనివారం అఖిల రాజ్ ఫౌండేషన్ బృందం కలిసి మెమోంటల్ అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ అఖిల రాజు ఫౌండేషన్ బృందం ఇనుప రవి, భీమరి, రాజు,బాల శేఖర్, కంకణాల చంద్రం,విజయ్,మహేష్, అహోబిలం, వెంకటేశ్వర్లు, జోగుసాగర్,అనిల్, స్వామి, పలువురు ఉన్నారు.

# గుంతల రహదారికి మరమ్మతులు





(నీలగిరి ఎక్స్‌ప్రెస్)ఎఫెక్ట్

- నీలగిరి ఎక్స్ ప్రెస్ కథనానికి స్పందించిన నాయకుడు తాత్కాలిక మరమ్మతులు

యాచారం, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):
మేడిపల్లి నుంచి పల్లె చెల్కతండ, సరికొండ వరకు సాగే బీటీ రహదారి పూర్తిగా గుంతలతో నిండిపోయి, ప్రయాణికులకు నరకం చూపిస్తోంది. బస్సులు నడపడం కష్టంగా మారిన నేపథ్యంలో, నీలగిరి ఎక్స్‌ప్రెస్ జూలై 3న ఈ సమస్యను వెలుగులోకి తీసుకురాగా, ప్రజల ఆవేదనకు స్పందన వచ్చింది. ఈ రహదారి పరిస్థితిని సీరియస్‌గా తీసుకున్న కద్తాల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు విస్లావత్ శీను నాయక్ స్వయంగా రంగంలోకి దిగారు. స్థానికులతో కలిసి రోడ్డు


నీలగిరి ఎక్స్‌ప్రెస్
www.neelagiriexpress.in
04 Jul 2025 - Page 3

రోడ్డుపై గుంతలు .... ప్రయాణికులు అవస్థలు

యాచారం, జూలై 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
యాచారం మండలం నక్కర్త మేడిపల్లి నుంచి కద్తల్ మండలం పల్లెచెల్క తండా వెళ్లే రహదారి అడుగడుగునా శిధిలమైంది. అయిదు కిలో మీటర్లు మేర బిటి రోడ్డు దెబ్బతిని అధ్వానంగా మారడంతో నిత్యం ప్రజలు , రైతులు, నరక యాతన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. “ఆర్టీసీ అధికారులు బస్సులు నిలిపివేస్తామన్నారు. అది జరిగితే గ్రామాల విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడతారు. ఈ గుంతలు చూడలేక స్వచ్ఛందంగా మెట్లేశాం. కానీ శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మల్రెడ్డి రంగారెడ్డి తో మాట్లాడి నిధుల మంజూరుకు ప్రయత్నిస్తాను” అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లె చెల్కతండా మాజీ ఉపసర్పంచ్ సీతారాం నాయక్, మాజీ వార్డుసభ్యుడు మోతిలాల్ నాయక్, మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్ సింధం కృష్ణ, పీఆర్‌జీ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పాటు తగుజాగ్రత్త అవసరం

- భక్తులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత
- టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి



వనపర్తి,జులై 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
వనపర్తి నుంచి శ్రీ అరుణాచలేశ్వర స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులు, పవిత్ర యాత్రలో భక్తిశ్రద్ధలతో పాటు జాగ్రత్తలతో కూడా ముందుకెళ్లాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు , ఇటీవల అక్కడ తెలుగువారిపై జరిగిన దాడిని ఉద్దేశించి తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన పలు సూచనలు చేశారు. తమిళ్లో తెలుగు వారిపై వివక్ష చూపిస్తున్నారు దాడులు జరపడమే కాకుండా ఇటీవల మన తెలుగువారిపై కత్తులతో దాడిచేసి గొంతు కోయడం విచారకరం అని మన భద్రత మన చేతుల్లోనే ఉందని గుర్తుంచుకోవాలి.
కాబట్టి సమూహంగా ప్రయాణించాలని ఒంటరిగా ప్రయాణించకుండాలని,బస చేయడం, భోజనం వంటి విషయాల్లో ఒకరినొకరు జాగ్రత్తగా చూసు కోవాలని, స్థానికులతో మితంగా వ్యవహరించాలని, అపరిచితులతో వాదనలు, సంభాషణల సమయంలో మితంగా ఉండాలని. ఇక్కడ పడితే అక్కడ ఆగవద్దుఅని బుకింగ్ చేయని బసలు, అనుమానాస్పద ప్రాంతాల్లో ఆగడం మానుకోండి. పోలీసుల,యాత్ర సంస్థల సహకారం తీసుకో వాళ్లని,సమస్యలు వచ్చినప్పుడు వెంటనే స్థానిక పోలీసుల సహాయం తీసుకోండి. అధికారిక సహాయ కేంద్రాలను ముందుగానే గుర్తించండి. తెలుగువారు ఒకరినొకరు చూసుకోవాలిఅని యాత్రలో ఏ తెలుగు యాత్రికుడైనా కష్టాల్లో ఉంటే సహాయపడాలి. మనం మనం చూసుకోవాలి. ఈ యాత్రను భక్తితో, ప్రేమతో, సమాజానికి మంచి సందేశం ఇచ్చేలా చేయాలి. మన భక్తి మార్గాన్ని ఏ ఒక్కరు కూడా నెగెటివ్ దిశగా మలచేందుకు వీలు కల్పించకండి. శాంతియుతంగా, నైతికంగా ఉండండి. అక్కడ జరిగిన దాడి పై తెలంగాణ ప్రభుత్వం స్పందించి భక్తులకు రక్షణ కలగజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ వి కామారెడ్డి డిక్లరేషన్ ను కప్పిపెట్టే డ్రామాలు


- ఆర్డినెన్స్ ఆపి 42శాతం బి.సి.రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలి
- కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బి.సి ముఖ్యమంత్రిని నియమించాలి
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్



వనపర్తి,జులై 12( నీలగిరి ఎక్స్‌ప్రెస్):
కాంగ్రెస్ పార్టీవి కామారెడ్డి డిక్లరేషన్ ను కప్పిపెట్టే డ్రామాలు ఆడుతోందని బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్లు ఘాటుగా విమర్శించారు. శనివారం పత్రికాసమావేశములో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బి. సిల ఓట్లు కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆర్డినెన్స్ అంటూ మరోసారి మోసం చేస్తుందని ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్లు అమలుఅయ్యేటట్లు ఉంటే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి ఎందుకు పంపిందని ఎద్దేవా చేశారు. 50శాతం బి.సి జనాభా దాటితే తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ చేయాలని మీ లెక్కల ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ఉన్నపుడు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని గట్టు యాదవ్ ప్రశ్నించారు. రాజ్యాంగ సవరణ,పార్లమెంట్ ఆమోదం తర్వాతనే బి.సి. రిజర్వేషన్లు అమలు అవుతాయని తెలిసి కాంగ్రెస్ పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీని బద్నాం చేయడానికి కొత్త నాటకానికి తెరలేపిందని ఆరోపించారు. కార్మిక,రైతు చట్టాలకు చట్టబద్ధత కలిపించినట్లుగానే బి.సి రిజర్వేషన్లు 42శాతానికి చట్టబద్దత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు. పలుస.రమేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం పైగా బి. సిలు పోటీచేస్తున్నారని వారు విధులు,నిధులు లేక ఉత్సవిగ్రహాలుగామిగిల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 90శాతము స్థానిక సంస్థలలో బి.సి,ఎస్.సి,ఎస్.టి,మైనార్టీ,దళితులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని వారికి సరైన విధులు,నిధులు, కార్యాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ నుండి తప్పించుకొని బి.సి ల ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుయుక్తులు,కుట్రలుపన్నుతోందని ఆరోపించారు. రాజ్యాంగ సవరణ,పార్లమెంట్ ఆమోదంతో 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాల పట్ల బి.సి.నాయకులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గొర్లకాపరుల జిల్లా మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులువనం.రాములు ,వేణు యాదవ్, బొల్లెద్దుల.బాలరాజు, పృథ్వీనాథ్, కర్రేస్వామి ,వడ్డే.ఈశ్వర్, కడుకుంట్ల .శ్రీను, జోహేబ్ హుస్సేన్ ,చిట్యాల. రాము,టి.సురేష్, గుంటికృష్ణ, వంశీ, మెంటేపల్లి.రామకృష్ణ,భగవంత్ యాదవ్, సవాయిగూడెం.రామకృష్ణ,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు లేని బోధన

• డిగ్రీలు అమ్మకం బహిరంగ రహస్యమా?





**వనపర్తి,జులై 12 ( నీలగిరి ఎక్స ప్రెస్):** గత కొన్ని సంవత్సరాలుగా వనపర్తి జిల్లా పరిధిలో పారామెడికల్ తోపాటు డీఎడ్, బీఈడ్ కళాశాలల్లో విద్యాబోధన నామమాత్రంగా మారింది. విద్యార్థులకు తరగతులు బోధించకుండా, అధ్యాపకులు లేని కళాశాలలు నిర్భయంగా, అధికారుల అండదండతో ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు యాజమాన్యులుగా కొనసాగిస్తున్నారు. శిక్షణ ఇచ్చే సిబ్బంది లేకుండానే విద్యార్థులు పాసయ్యేలా చేసి, సర్టిఫికెట్లు పంపిణీ చేస్తూ కమర్షియల్ బిజినెస్ లా మారిపోతున్న ఈ పరిస్థితి విద్యా ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. పాఠ్యాంశాల బోధన లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయడం విద్యార్థుల భవిష్యత్తుపై మరింత అపాయాలను కలిగిస్తుంది. ప్రాథమిక, ప్రొఫెషనల్ విద్యలో అర్హత లేని వ్యక్తులు ఉపాధ్యాయులుగా, ఆరోగ్య రంగంలో సేవలందించే వారు అవుతుండటం సమాజానికి ప్రమాదకరం. విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, సమాజాన్ని సైతం మోసం చేస్తున్న విధంగా ఈ డిగ్రీల అమ్మకాలుకొనసాగుతున్నాయి. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం, సంబంధిత నియంత్రణ సంస్థల నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి తీవ్రతరంగా మారింది. కళాశాలల గుర్తింపు, విద్యా ప్రమాణాలపై సక్రమమైన తనిఖీలు జరిపి, ఇలాంటివి అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. లేకపోతే, "డిగ్రీ కోసం డబ్బు" అన్న వాదన నిజం అవుతుందనే భయం ప్రజలలో పెరుగుతోంది. సమాజహితం కోసం, విద్యలో నిజాయితీ కోసం ౦ ఈ కలుషితాన్ని నిలిపేయాలి. నిలిపివేసి విధంగా సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారని వనపర్తి విద్యావేత్తలు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రమాదపు పల్లకిలో బూర్గుల వంతెన ప్రయాణం





• పట్టించుకోని అధికారులు..
క్షణం క్షణం భయమే!



**ఫరూఖ్‌నగర్, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో ఉన్న పురాతన వంతెన శిథిలావస్థకు చేరుకుని ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుతోంది. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి ఈ వంతెనపై ప్రయాణం చేయడం అంటే భయంతో నిండిన ప్రయాణమే. షాద్‌నగర్ నుండి బూర్గుల, హేమాజీపూర్ గ్రామాల మధ్య నిత్యం ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు ఈ వంతెనపై రాకపోకలు సాగిస్తున్నాయి. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు వంతెన సగం కూలిపోయి ఒక వైపు ఒరిగిపోయింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మిగిలిన భాగం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం ప్రజలను గుప్పిట్లోకి నెట్టుతోంది. గ్రామస్థులు పలుమార్లు ఆర్ అండ్ బి శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీస స్పందన లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వంతెన పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ రహదారి ఆయా గ్రామాల ప్రజలకు ప్రధాన మార్గం కావడంతో ప్రత్యామ్నాయ దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి సమయాల్లో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతోంది. వాహనదారులు, ప్రయాణికులు, స్కూల్ విద్యార్థులు నిత్యం ప్రమాద భయంతో జీవనం సాగిస్తున్నారు. వంతెన పూర్తిగా కూలిపోతే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఈ వంతెనపై కనీస మరమ్మత్తులు చేయకపోవడం బాధాకరం. కొత్త వంతెన నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని బూర్గుల గ్రామస్థులు, పరిసర గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్న కొండల్ రెడ్డి



**కర్మన్ ఘాట్ , జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హైదరాబాద్‌లోని కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్ర ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ మాజీ చైర్మన్ నల్ల రఘుమరెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లగొండ డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్ ఆలయ సన్నిధిలో శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా పిఏసిఎస్ వాయిస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, చింతపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ కొర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ఆలయం ధ్యానముద్రలో స్వయంభువుగా వెలసిన ఆంజనేయ స్వామి విగ్రహంతో ప్రసిద్ధి చెందింది. కాకతీయ ప్రతాపరుద్రుని కాలం నాటి ఈ ఆలయం, భక్తులకు శాంతి, ధైర్యాన్ని ప్రసాదించే పవిత్ర క్షేత్రంగా నిలుస్తోంది.

## క్రీడలతోనే విశ్వ విజేతలుగా ఎదగండి

• సీఐ నాగార్జున




**కల్వకుర్తి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హనుమకొండలో ఆగస్టు 3, 4 తేదీల్లో జరగబోయే సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కోసం, కల్వకుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి సెలెక్షన్ పోటీలు ఘనంగా నిర్వహించారు. అండర్ 14, 16, 18, 20 బాలబాలికలు, మెన్ ఉమెన్ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో జిల్లావ్యాప్తంగా 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, ఎస్సై రాజశేఖర్ హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ నాగార్జున మాట్లాడుతూ, "విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొంటే శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుంది. క్రీడలతో స్నేహబంధాలు, ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడుతుంది. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా అవకాశాలు లభిస్తాయి" అని తెలిపారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు మాట్లాడుతూ, "ఈ సెలెక్షన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, సంయుక్త కార్యదర్శులు పరశురామ్, అంజయ్య, సీనియర్ క్రీడాకారులు స్కైలాబ్, ప్రకాష్, రాజేంద్రప్రసాద్, అంజి జగన్, పీడీలు, పీఈటీలు, మాజీ క్రీడాకారులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ భాజపా నేత మాధవ్ ను సత్కరించిన జూటూరు కీర్తి రెడ్డి...



**జూబ్లీహిల్స్, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గా నియమితులైన పి.వి.ఎన్ మాధవ్ ను జూబ్లీహిల్స్ నియోజకవర్గం భాజపా సీనియర్ నాయకురాలు జూటూరు కీర్తి రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని పార్క్ హయత్ హోటల్లో పివిఎన్ మాధవ్ ను మర్యాదపూర్వకంగా కీర్తి రెడ్డి కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ .రామచంద్రరావు ను కూడా జూటూరు కీర్తి రెడ్డి బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరుగుతున్న భాజపా కార్యక్రమాల కార్యక్రమాల గురించి జూటూరు కీర్తి రెడ్డి వివరించారు. బాజాప పార్టీ అభివృద్ధి కోసం జూటూరు కీర్తి రెడ్డి నిస్వార్థంగా అంకితభావంతో పనిచేస్తున్న తీరును ఇరువురు నేతలు ఈ సందర్భంగా అభినందించారు.



• కొండపాక మండలం లోని దర్గా గ్రామంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు దర్గా మసీదులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

## జిపిఓ పోస్టులకై వీఆర్వో, వీఆర్ఏలు

• 16 లోగా దరఖాస్తులు సమర్పించండి...
• ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి...



**హైదరాబాద్, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జిపిఓల నియామకం పై ఆసక్తి ఉన్న విఆర్వోలు, విఆర్ఎల దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మరియు డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిపిఓలో నియామకలపై ప్రభుత్వం విఆర్ఓ, వీఆర్ఏలకు మలి విడత అవకాశం ఇవ్వటం పట్ల లచ్చిరెడ్డి హర్షం వెలిబుచ్చారు. ఆసక్తి ఉన్న మాజీ వీఆర్ఏ, వీఆర్వోలు ఈనెల 16వ తేదీలోగా దరఖాస్తు ఫారాలను గూగుల్ ఫారంలో వెబ్ సైట్ లో నింపి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసిన అనంతరం హార్డ్ కాపీని ఆయా జిల్ల కలెక్టర్ ల కార్యాలయంలో దరఖాస్తుదారులు అందజేయాలని వి.లచ్చిరెడ్డి కోరారు. జిపిఓ దరఖాస్తుకు సంబంధించిన నియమ, నిబంధనల వివరాలు వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నట్లు ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు.

## గురుపౌర్ణమి సందర్భంగా యోగా మాస్టర్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గురుపౌర్ణమి సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు, యోగా మాస్టర్ బొంగో నిపరశురాంని బీజేపీ పశ్చిమ జోన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులు వినీత్, బండ రాకేష్, విద్యాసాగర్, నాయకులు శానకొండ శ్రీనివాస్, కొండం వెంకటరెడ్డి, గోదారి నరేష్, భాస్కరాచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళ లైట్ల సమస్యపై స్పందనకు బీఆర్ఎస్ డిమాండ్



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భగత్ నగర్‌లో రాత్రిళ్లు వీధి దీపాలు బంద్ అవుతున్నాయనే విషయాన్ని బీఆర్ఎస్ నాయకుడు చొక్కారపు చంద్రం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. తెల్లవారు జామునే దీపాలు వెలుగుతుండటం వల్ల ప్రజలు అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి దీపాల పనితీరును పర్యవేక్షించాలని ఆయన కోరారు.

# ఘనంగా అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం




**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో కెప్టెన్స్ & వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ధృవ, లక్ష్య, సరస్, తేజస్ విభాగాల్లో ఎన్నికైన కెప్టెన్స్ & వైస్ కెప్టెన్స్ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**వరంగల్ పశ్చిమ, జూలై 12( (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
49వ డివిజన్ ప్రకాష్ రెడ్డి పేటలో రూ.99.70 లక్షలతో చేపట్టిన సైడ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు కాలువల రాజా మల్లారెడ్డి, కాలనీ పెద్దలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా చీకోటి ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆర్య వైశ్య ముద్దుబిడ్డ, హిందూ పులిగా పేరుగాంచిన చీకోటి ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్‌లో గోశాలలో గో సేవ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెర్ల రాజ కిరణ్, కన్న కృష్ణ, కొమురవెల్లి వెంకటేశం, ఏ.వి. మధు, పల్లెర్ల వేణుమాధవ్, దొంతుల మనోహర్, జిల్లా జగదీష్, రామిడి శ్రీధర్, గౌరిశెట్టి సుమన్, సృజన్, కైలాస నవీన్, నలుమాచు విజయ్, స్వాగత్ సురేష్, అలెంకి సంతోష్, జీడిగే సాయి, ఆకుల మెహర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. టవర్ సమీపంలో 300 మందికి అన్నదానం నిర్వహించడం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## సాంఘిక సంక్షేమ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నేత కాటూరి రమేష్...



**హైదరాబాద్, జూలై 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కాటూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రిని కలిసి శాలువ కప్పి, బొకే ఇచ్చి కాంగ్రెస్ నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు కాటూరి రమేష్, మచ్చల విష్ణు, సమగళ్ళ నరేష్ పాల్గొనడం జరిగింది.



కరీంనగర్ గోదాం గడ్డలో రజక సంఘం పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

**లక్ష్యం**

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

**మిషన్**

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

# బ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**కురవి,జూలై 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూర్య తండ లో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రంపంపిణీ చేశారు. సూర్య తండ కు చెందిన బానోత్ అగ్గిరాం సన్నాఫ్ గోప మరియు బానోతు భాను సన్నాఫ్ మంగీలాల్ అనే లబ్ధిదారులకు కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆస్పత్రి ఖర్చులకోసం ఇరువురు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సహకారంతో

సూర్య తండ బానోత్ అగ్గిరాం సన్నాఫ్ గోప సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1,75,000 , బానోతు భాను సన్నాఫ్ మంగీలాల్ కు రూ 42000సీఎంఆర్ఎఫ్ నిధులు



మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన చెక్కులను బాధితులకు శనివారం కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం , సూర్య తండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తేజావత్ గాంధీ నాయక్ బానోతు మంగీలాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తేజావత్ శ్రీను తో కలసి అందజేసినట్లు అంబటి వీరభద్రం తెలిపారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిది పథకం పేదలకు వరం లాంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి మల్లయ్య మరియు ముఖ్య నాయకులు వీరన్న,శ్రీను తదితరులు ఉన్నారు.

# బ్లూబెల్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సాహంగా



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి జంగా సునితా మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, "తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా బోనాలు ప్రతి ఆషాఢ మాసంలో గ్రామ దేవతలకు ఘనంగా నిర్వహిస్తారు" అని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, మహంకాళి, అమ్మపెద్దమ్మలకు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో ఊరేగింపు, పోతరాజుల నృత్యాలు, అమ్మవారి వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**వరంగల్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 11వ, 29వ డివిజన్‌లకు చెందిన 39 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మొత్తం 3500 ఇళ్లను మొదటి విడతలో కేటాయించాం. అర్హతనే కొలమానంగా తీసుకుని ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత విద్యుత్, బస్ ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, డ్వాక్రా రుణాలు వంటి పథకాలు అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షులు, ఆలయ డైరెక్టర్, డివిజన్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో టీపీసీసీ ఇన్‌చార్జ్‌కు ఘన స్వాగతం



**బెల్లంపల్లి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో టీపీసీసీ ఇన్‌చార్జ్‌గా తొలిసారి బెల్లంపల్లి వచ్చిన రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ కి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా, మండల, బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియపై దరఖాస్తులను పరిశీలించారు. ఈ సమావేశానికి టీపీసీసీ అబ్జర్వర్లు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జులై 15న భూమికి చేరుకోనున్న శుభాన్శు శుక్లా..

• వారం రోజులపాటూ క్వారంటైన్



**న్యూఢిల్లీ జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాక్సియం-4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్శు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాముల తిరుగు ప్రయాణం తేదీ ఖరారైన విషయం తెలిసిందే. జులై 14న వారి తిరుగు ప్రయాణం చేపడుతున్నట్లు నాసా గురువారం ప్రకటించింది. జులై 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం) ఫ్లోరిడా తీరంలో ల్యాండ్ కానున్నారు.అయితే, వ్యోమగాములు భూమికి చేరిన తర్వాత ఏడు రోజులపాటూ క్వారంటైన్‌కు తరలించనున్నట్లు ఇస్రో తాజాగా తెలిపింది. జీరో గ్రావిటీలో గడిపి వచ్చిన వ్యోమగాముల శరీరాలు భూ వాతావరణానికి అలవాటు పడేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటూ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



**మానకొండూర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం సంబరాలు నిర్వహించారు. కరీంనగర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై పటాసులు కాల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయడం శుభ పరిణామం. ఇది బీసీలకు న్యాయం చేసే చారిత్రాత్మక నిర్ణయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్‌ఎల్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సరిత, పార్టీ నాయకులు, బీసీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్యాచారం కేసులో దోషిగా తేలిన వ్యక్తికి ఇరాన్‌లో బహిరంగ ఉరిశిక్ష అమలు..!



**న్యూఢిల్లీ జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఓ బాలిక పై అత్యాచారానికి పాల్పడి, అనంతరం హత్య చేసిన వ్యక్తిని ఇరాన్ లో బహిరంగంగా ఉరితీశారు. ఆ కేసులో నిందితుడు దోషిగా తేలడంతో ఈ ఏడాది మార్చిలో అతడికి న్యాయస్థానం బహరంగ మరణశిక్ష విధించింది. తాజాగా శనివారం ఆ శిక్షను అమలు చేశారు. ఇరాన్ మీడియా సంస్థలు ఈ విషయాన్ని వెల్లడించాయి.ఇరాన్ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం.. బుకాన్‌కు చెందిన ఓ బాలికపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆపై ఆమెను హత్య చేశాడు. విచారణలో అతడు దోషిగా తేలాడు. దాంతో అతడికి బహిరంగంగా మరణశిక్ష విధించాలని బాధిత కుటుంబసభ్యులు, ప్రజల నుంచి డిమాండ్‌లు వచ్చాయి. ఈ క్రమంలో మార్చిలో కోర్టు అతడికి మరణశిక్ష ఖరారు చేసింది. సుప్రీంకోర్టు కూడా ఆ శిక్షను సమర్థించింది. భావోద్వేగాలతో ముడిపడిన కేసు కాబట్టి కఠినశిక్షపై నిర్ణయం తీసుకున్నామని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. బాధిత కుటుంబసభ్యుల కోరిక మేరకు శిక్షను విధిస్తున్నట్లు పేర్కొంటూ తాజాగా దాన్ని అమలు చేశారు. అయితే ఇరాన్‌లో బహిరంగంగా మరణశిక్షలు విధించడం సాధారణమే. హత్య, అత్యాచారం లాంటి తీవ్రమైన కేసుల్లో ఇలాంటి కఠినమైన శిక్షలను అమలుచేస్తారు. కాగా మానవ హక్కుల సంస్థల డాటా ప్రకారం.. ప్రపంచంలో ఎక్కువ మరణశిక్షలు అమలుచేసే దేశాల్లో ఇరాన్ రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో చైనా ఉంది.

## 1.87 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విజయరమణా శ్రీకారం



**పెద్దపల్లి, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంగపేట, కునారం, గంగారం, పందిళ్ళ గ్రామాల్లో 1.87 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలల ప్రహరీ గోడలు, సైన్స్ ల్యాబ్ నిర్మాణాలకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. "ప్రజాప్రభుత్వంలో నిజమైన అర్హులకే ఇళ్లు, రుణమాఫీ, ఉచిత విద్యుత్, బోనస్ వంటి పథకాలు అందుతున్నాయి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, "రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను దశలవారీగా అమలు చేస్తోంది. సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రం తెలంగాణే" అని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తాను సూచించిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తహసీల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోల్‌కతాలో మరో దారుణం..

### ఐఐఎం విద్యార్థినిపై అత్యాచారం



**కోల్‌కతా - జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలకు సంబంధించిన వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. న్యాయ విద్యార్థినిపై జరిగిన అత్యచార ఘటన మరువక ముందే.. తాజాగా మరో దారుణం జరిగింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో (ఐఐఎం కోల్ కతా) చదువుతున్న ఓ విద్యార్థినిపై తోటి విద్యార్థి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాయ్స్ హాస్టల్‌కు పిలిపించుకుని మరీ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. గత కొంతకాలంగా మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థినికి కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాధితురాలిని బాయ్స్ హాస్టల్‌కు పిలిపించుకుని అక్కడ ఆమెకు మత్తుమందు కలిపిన జ్యూస్ ఇచ్చి అత్యాచ్చారానికి పాల్పడ్డాడు. ఆమె స్పృహలోకి వచ్చాక తనపై అత్యాచారం జరిగిన విషయాన్ని గ్రహించింది. ఈ విషయంపై అతడిని ప్రశ్నించగా.. అత్యాచారం గురించి ఎవరికైనా చెప్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అఘాయిత్యానికి పాల్పడిన విద్యార్థిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై ప్రతిపక్షాలు మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరవైందంటూ తృణమూల్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరవకముందే గత నెల చివర్లో ఓ న్యాయ విద్యార్థిని పై సామూహిక అత్యాచారం జరిగింది.

## గగన్‌యాన్‌కు చెందిన కీలక పరీక్ష విజయవంతంగా పూర్తి




**బెంగుళూరు - జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గగన్‌యాన్ మిషన్‌కు చెందిన కీలక పరీక్షను ఇస్రో విజయవంతంగా పూర్తి చేసింది. సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను పూర్తిగా డెవలప్ చేసిన ఇస్రో.. క్వాలిఫికేషన్ టెస్ట్ ప్రోగ్రామ్ ద్వారా సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను సమగ్రంగా పరీక్షించింది. ఎస్‌ఎంపీఎస్‌కు చెందిన 350 సెకన్ల ఫుల్ డ్యూరేషన్ హాట్ టెస్ట్‌ను శుక్రవారం పూర్తి చేశారు. గగన్‌యాన్ మిషన్ ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపేందుకు ఇస్రో ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. హాట్ టెస్ట్ సమయంలో ప్రొపల్షన్ సిస్టమ్ పర్ఫార్మెన్స్ నార్మల్‌గా సాగిందని ఇస్రో ఇవాళ ఓ ప్రకటనలో తెలిపింది.గగన్‌యాన్‌కు చెందిన సర్వీస్ మాడ్యూల్‌ను ప్రొపల్షన్ సిస్టమ్ ద్వారా రెగ్యులేట్ చేస్తారు. కక్ష్యలో పరిభ్రమణ దీని మీదే ఆధారపడి ఉంటుంది. ఆర్బిట్ సర్క్యులేషన్, ఆన్ ఆర్బిట్ కంట్రోల్, డీబూస్ట్ మాన్యువరింగ్ లాంటి ప్రక్రియలన్నీ సర్వీస్ మాడ్యూల్ చూసుకుంటుంది. ఆర్బిట్ సర్క్యులేషన్, డీబూస్ట్ దశల్లో లిక్విడ్ అపోజీ మోటార్ ఇంజిన్లు శక్తిని ఇస్తాయి. ఇక ఆల్టిట్యూడ్ కంట్రోల్‌ను రియాక్షన్ కంట్రోల్ సిస్టమ్ థ్రస్టర్స్ చూసుకుంటాయి. లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్.. గగన్‌యాన్ ఎస్‌ఎంపీఎస్‌ను డిజైన్ చేసి, డెవలప్ చేసినట్లు ఇస్రో చెప్పింది. తమిళనాడులోని మహేంద్రగిరిలో ఉన్న ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో పరీక్షలు జరిగాయి.

## నైతిక విలువలతో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం



**కరీంనగర్, జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తీగలగుట్టపల్లిలోని మహాలక్ష్మి కన్వెన్షన్‌లో పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నైతిక విలువలు కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ పాఠశాలలు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలి" అని సూచించారు. పభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో టెడ్ ఎడ్, క్రీడలు, కంప్యూటర్, స్విమ్మింగ్ వంటి రంగాల్లో ప్రభుత్వ విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నామని, ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ప్రైవేట్ పాఠశాలలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత చైర్మన్ ప్రసాదరావు, మధుసూదన్ రావు, యాదగిరి శేఖర్ రావు, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.ఎస్.వి. రమణ, ప్రొఫెసర్లు రాజా రామ్ శర్మ, డాక్టర్ విద్య తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# ఐటీ షేర్లలో భారీ అమ్మకాలు



**- జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఐటీ, ఆటో, ఎనర్జీ షేర్లలో భారీ అమ్మకాల ఒత్తిడి శుక్రవారం మార్కెట్‌ను కుంగదీసింది. కార్పొరేట్ ఫలితాల సీజన్‌కు ఐటీ దిగ్గజం టీసీఎస్ నిరుత్సాహపూరితమైన ప్రారంభం అందించడం ఐటీ, ఆటో, ఇంధన కౌంటర్లలో అమ్మకాల ఒత్తిడిని పెంచింది. దీనికి తోడు టారిఫ్ సంబంధిత అస్థిరతలు, ప్రపంచ మార్కెట్ల నుంచి అందిన మిశ్రమ సంకేతాలు మార్కెట్‌పై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ 689.91 పాయింట్ల నష్టంతో 82,500.47 వద్ద స్థిరపడగా నిఫ్టీ 205.40 పాయింట్ల నష్టంతో 25,149.85 వద్ద క్లోజైంది. రిజిస్టర్ కాని ఆన్‌లైన్ బాండ్ వేదికలను నమ్మొద్దు: వివిధ స్థిరాదాయ పెట్టుబడి సాధనాల కు ప్రవేశం కల్పిస్తున్న రిజిస్టర్ కాని ఆన్‌లైన్ బాండ్ ప్లాట్‌ఫామ్స్‌ను విశ్వసించవద్దని బీఎస్‌ఈ, ఎన్ఎస్‌ఈ తమ ఇన్వెస్టర్లను హెచ్చరించాయి. ఆన్‌లైన్ బాండ్లలో పెట్టుబడులు పెట్టే సమయంలో కంపెనీలకు సంబంధించిన విశ్వసనీయ అంశాలను పరిశీలించాలని తెలిపాయి. ప్రధానంగా బాండ్ల క్రెడిట్ రేటింగ్, జారీ చేస్తున్న సంస్థ చెల్లింపుల రికార్డు, లిక్విడిటీ, సెటిల్‌మెంట్ కాలపరిమితి, పన్ను భారం వంటివి పరిశీలించాలని సూచించాయి.

# మహిళలకు షాకిస్తున్న పసిడి.. మళ్లీ లక్షకు చేరువలో బంగారం ధర

**- జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మళ్లీ బంగారం ధరలు ఎగబాకుతున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో మహిళలు పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. గత కొన్ని రోజుల కిందట లక్ష రూపాయలకుపైగా వెళ్లిన బంగారం ధర.. తర్వాత దిగి వచ్చాయి. ఇప్పుడు మళ్లీ లక్ష రూపాయలకు ఎగబాకుతోంది. జూలై 12వ తేదీన బంగారం ధరలు పెరిగాయి. గత రెండు మూడు రోజుల నుంచి చూస్తే రూ.1500లకుపైగా పెరిగింది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,010 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,760 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండి ధర రూ.1,11,100 వద్ద ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు తెలుసుకుందాం..

-ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర



రూ.90,910 వద్ద ఉంది.

-ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,010 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,760 వద్ద ఉంది.

-చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,010 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,760 వద్ద ఉంది.


-హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,010 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,760 వద్ద ఉంది.

భారతదేశంలో బంగారం, వెండి ధరలు ఎక్కువగా అంతర్జాతీయ మార్కెట్లపై ఆధారపడి ఉంటాయి. దీనితో పాటు, రూపాయి-డాలర్ మారకం రేటు కూడా పెద్ద ప్రభావాన్ని చూపుతుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడి, ప్రపంచ ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, భారతీయ కొనుగోలుదారులకు ధరలు ఖరీదైనవి అవుతాయి. దీనితో పాటు, వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణ ధోరణులు కూడా ధరలను ప్రభావితం చేస్తాయి. సాధారణంగా బంగారం, వెండి ధరలు ఒకే దిశలో కదులుతాయి. ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉన్నప్పుడు, వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నప్పుడు, ఈ విలువైన లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. ఇది ధరలను కూడా పెంచుతుంది.

# ఆపిల్ ఉద్యోగికి మెటా బంపరాఫర్..

## రూ.1600 కోట్లకు పైగా జీతంతో..

అత్యధిక జీతాలతో విదేశాల్లో జాబ్ ఆఫర్ కొట్టే వారిని చాలా మందిని చూస్తుంటాం. కొందరు లక్షల్లో, మరికొందరు కోట్ల రూపాయల ప్యాకేజీలతో ఉద్యోగాల్లో చేరుతుంటారు. ఇటీవలే ఉత్తర ప్రదేశ్‌కు చెందిన త్రపిట్ బన్సాల్ అనే వ్యక్తి రూ.854 కోట్లు ప్యాకేజీతో మెటాలో చేరిన విషయం తెలిసిందే. అయితే తాజాగా, మరో వ్యక్తి ఏకంగా రూ.1600 కోట్లకు పైగా ప్యాకేజీతో మెటలో చేరాడు. వివరాల్లోకి వెళితే..పిల్, ఓపెన్ ఏఐ, గూగుల్ తదితర ప్రతిష్ఠాత్మక సంస్థల్లో కీలకంగా వ్యవహరించిన ఉద్యోగులకు మెటా అత్యధిక జీతాలు ఆఫర్ చేస్తూ తమ సంస్థలోకి తీసుకుంటోంది. ఈ క్రమంలో ఆపిల్ సంస్థలో సీనియర్ ఏఐ ఇంజనీర్‌గా పని చేసిన




రూమింగ్ పాంగ్‌కు రూ.1,600 కోట్లకు పైగా జీతం చెల్లిస్తూ మెటా సంస్థలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.రూమింగ్ పాంగ్ 2021లో ఆపిల్‌లో చేరాడు. చేరిన కొద్ది కాలంలోనే టీమ్ లీడర్‌గా ఎదిగాడు. రూమింగ్ తాను పని చేసిన కాలంలో సిరి, జెన్‌మోజీ, ఏఐపై పని చేస్తున్న 100 మంది ఇంజినీర్లను పర్యవేక్షించే బాధ్యతలు చేపట్టారు. ఆపిల్‌కు సంబంధించిన అనేక ప్రతిష్టాత్మక ఏఐ ప్రాజెక్ట్‌లలో కీలకంగా వ్యవహరించాడు. ఆపిల్ కంటే ముందు పాంగ్.. గూగుల్‌లో లింగ్వో, జాంజిబార్ వంటి ప్రధాన ప్రాజెక్టుల్లో కూడా పనిచేశాడు. రూమింగ్‌ను తిరిగి తమ సంస్థలో కొనసాగించుకునేందుకు ఆపిల్ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఎందుకంటే పాంగ్‌కు మెటా ఆఫర్ చేసిన జీతం.. ఆపిల్ సంస్థ సీఈవో టిమ్ కుక్ వార్షిక పారితోషికానికి మించి ఉందని చెబుతున్నారు. ఇక రూమింగ్ విద్యార్థత విషయానికొస్తే.. ఇతను షాంఘై జియావో టోంగ్ విశ్వవిద్యాలయం నుండి BS , కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశాడు. దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి 2000లో మాస్టర్స్ డిగ్రీ, కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశాడు. అలాగే ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం నుంచి PhD , కంప్యూటర్ సైన్స్ కూడా పూర్తి చేశాడు. కాగా, రూమింగ్ పాంగ్ జీతం గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తోంది.

# లార్డ్స్‌లో సూపర్ సెంచరీ.. రెండో భారతీయుడిగా రాహుల్ రికార్డు..!

**- జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో భారత ఓపెనర్ కేఎల్ రాహుల్ శతకం సాధించాడు. క్లాస్ బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్న రాహుల్ లంచ్ తర్వాత ఆర్చర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి మూడంకెల స్కోర్ అందుకున్నాడు. ఈ సిరీస్‌లో అతడికిది రెండో వంద కాగా మొత్తంగా ఈ ఫార్మాట్‌లో పదో శతకం. దాంతో, లార్డ్స్ మైదానంలో రెండు పర్యాయాలు మూడంకెల స్కోర్ చేసిన రెండో భారతీయుడిగా రికార్డు సృష్టించాడీ సొగసరి బ్యాటర్. దిలీప్ వెంగ్‌సర్కార్ మూడు సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు.ఇంగ్లండ్‌పై రాహుల్‌కు ఇది నాలుగో సెంచరీ. అంతేకాదు పర్యాటక జట్టు తరఫున లార్డ్స్ మైదానంలో రెండో శతకం బాదిన నాలుగో ఓపెనర్‌గా రికార్డు నెలకొల్పాడు. రాహుల్ కంటే ముందు లార్డ్స్‌లో రెండు



శతకాలు బాదిన ఓపెనర్లు ముగ్గురు మాత్రమే. బిల్ బ్రౌన్(ఆస్ట్రేలియా), గోర్డన్ గ్రీనిడ్జ్ (వెస్టిండీస్), గ్రేమ్ స్మిత్(దక్షిణాఫ్రికా)లు ఈ ఘనత సాధించారు.టెస్టుల్లో రాహుల్ బాదిన 10 శతకాల్లో తొమ్మిది విదేశీ గడ్డపైనే కావడం గమనార్హం. అయితే.. వంద కొట్టిన తర్వాత అందర్నీ షాక్‌కు గురి చేస్తూ బషీర్ ఓవర్లో హ్యారీ బ్రూక్‌కు సులువుగా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడీ రైట్ హ్యాండర్. దాంతో, 254 వద్ద టీమిండియా ఐదో వికెట్ కోల్పోయింది.

# మరోసారి చేతులెత్తేసిన టెయిలెండర్లు.. టీమిండియా ఆలౌట్

**- జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

లార్డ్స్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు పట్టుబిగించే అవకాశాన్ని కోల్పోయింది. మూడో రోజు ఓపెనర్ కేఎల్ రాహుల్ సెంచరీ(100)కి వైస్ కెప్టెన్ రిషభ్ పంత్(74), రవీంద్ర జడేజా (72)ల అర్ధ శతకాలతో చెలరేగిన వేళ మంచి ఆధిక్యం వస్తుందనిపించింది. కానీ, టెయిలెండర్ల వైఫల్యంతో చేజేతులా ప్రత్యర్థికి వికెట్లు ఇచ్చేసి పైచేయి సాధించే ఛాన్స్‌ను వదులుకుంది. టీ సెషన్ తర్వాత వాషింగ్టన్ సుందర్(21 నాటౌట్)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన జడ్డూను వోక్స్ వెనక్కి పంపగా.. ఆ తర్వాత ఆకాశ్ దీప్‌ను కార్సే ఔట్ చేశాడు. చివరి వికెట్‌గా సుందర్ వెనుదిరగడంతో 387కే గిల్ సేన ఆలౌటయ్యింది. దాంతో, ఆధిక్యం సాధించాలనుకున్న భారత జట్టు స్కోర్ సమం చేసిందంతే.లార్డ్స్‌లో భారత బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. మూడో రోజు రిషభ్ పంత్(74), రెండో సెషన్‌లో కేఎల్ రాహుల్ (100) సెంచరీ తర్వాత ఔటైనా మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. రాహుల్ వికెట్‌తో ఇండియాపై ఒత్తిడి పెంచాలనుకున్న బెన్ స్టోక్స్ సేన వ్యూహాల్ని నితీశ్




కుమార్ రెడ్డి(31)లు చిత్తు చేశారు. కొత్త బంతితో హడలెత్తించినా సరే సమయోచితంగా ఆడుతూ.. స్కోర్ 300 దాటించారు. వీళ్లిద్దరూ ఆరో వికెట్‌కు అజేయంగా 62 రన్స్ జోడించగా టీ బ్రేక్ సమయానికి ఇండియా 5 వికెట్ల నష్టానికి 316 పరుగులు చేసింది.ఆ తర్వాత స్టోక్స్ ఓవర్లో నితీశ్ ఔట్ కాగా.. జడేజా ధనాధన్ ఆడి ఈ సిరీస్‌లో మూడో హాఫ్ సెంచరీ సాధించాడు. అనంతరం చిట్టచివరి బ్యాటర్ వాషింగ్టన్ సుందర్( నాటౌట్) అండతో జట్టుకు ఆధిక్యాన్ని అందించాలనుకున్నాడు జడేజా. కానీ, వోక్స్ బౌలింగ్‌లో లెగ్ సైడ్ ఆడిన జడ్డూ వికెట్ కీపర్ జేమీ స్మిత్ చేతికి దొరికాడు. సిక్సర్‌తో అలరించిన ఆకాశ్ దీప్(7)ను కార్సే ఔట్ చేసి నిమిదో వికెట్ అందించాడు. ఆ వెంటనే బుమ్రా, సుందర్‌లు పెవిలియన్ చేరడంతో టీమిండియాకు ఆధిక్యం సాధించే అవకాశం చేజారింది.

## స్పోర్ట్స్

# క్రికెట్‌లో సంచలనం.. వరల్డ్ కప్ బెర్తుతో చరిత్ర సృష్టించిన ఇటలీ..!




**- జూలై 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

యూరప్‌లో ఒకటైన ఇటలీ పేరు చెబితే ఫుట్‌బాల్, టెన్నిస్ వంటి ఆటల్లోని రికార్డులే గుర్తుకు వచ్చేవి. కానీ, ఇప్పుడు క్రికెట్‌లో కూడా ఇటలీ సంచలనాలు సృష్టిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న ఆ జట్టు ఏకంగా పురుషుల టీ20వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధించింది. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచకప్‌లో ఈ పసికూన ఆడనుంది. ఐసీసీ మెగా టోర్నీ బరిలో నిలవడవం ఇదే మొదటిసారి. టీ 20 వరల్డ్ కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో ఇరగదీసిన ఇటలీ.. విశ్వ వేదికపై తమ ఆగమనాన్ని ఘనంగా చాటాలని ఆరాటపడుతోంది. టీ 20 వరల్డ్ కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో జో బర్న్స్ కెప్టెన్సీలోని ఇటలీ అద్భుత విజయాలతో అదరగొట్టింది. నెదర్లాండ్స్, స్కాట్లాండ్ వంటి బలమైన జట్లను వెనక్కి నెట్టి చరిత్రలో తొలిసారి పొట్టి ప్రపంచకప్‌లో ఆడే అవకాశాన్ని దక్కించుకుంది. స్విట్జర్‌లాండ్‌లోని ది హేగ్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్ చేతిలో ఇటలీ ఓడిపోయింది. కానీ, నెట్ రన్‌రేటు మెరుగ్గా ఉండడంతో అందర్నీ ఆశ్చర్యపరుస్తూ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంది. దాంతో, ఆ జట్టు ఆటగాళ్ల సంబురాలకు హద్దే లేకుండా పోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇటలీ నిర్ణీత ఓవర్లలో 134 రన్స్ చేసింది. అనంతరం డచ్ టీమ్ లక్ష్యాన్ని ఛేదించినప్పటికీ అనుకున్న రన్‌రేటు సాధించలేదు. అయినా సరే వరల్డ్ కప్ బరిలో నిలిచింది.